

5

మాజీ ప్రధాని పివికి సిఎం రేవంత్ నివాళి

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607


# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 247 బుధవారం 24 డిసెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## నేడు నింగిలోకి బ్లూబర్డ్ బ్లాక్-2

5లో.

శ్రీహరికోటలో బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్ కౌంట్‌డౌన్ ప్రారంభం

అమెరికా కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్-6ను మోసుకెళ్లనున్న ఎల్‌వీఎం3-ఎం6

శ్రీహరికోటలో 24 గంటల కౌంట్‌డౌన్ ప్రారంభం

నేడు ఉదయం 8.54 గంటలకు నింగిలోకి ఎగరనున్న రాకెట్



## సుప్రీంకోర్టులో ఏఎస్‌జీగా కనకమేడల...

2లో.

కేంద్ర ప్రభుత్వంలో

టీడీపీ నేతకు కీలక పదవి

మూడేళ్ల పాటు ఈ పదవిలో మాజీ ఎంపీ

నియామకాన్ని ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం

టీడీపీ-ఎన్డీఏ సంబంధాల్లో కీలక పరిణామంగా విశ్లేషణ



# తెలంగాణ రైజింగ్ స్పష్టమైన విజన్

## అధికారులతో సమిక్షలో సిఎం రేవంత్ సూచనలు

అన్ని శాఖలకు సంబంధించి పాలసీ

క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు

ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట ఉద్యోగుల వివరాలు ఇవ్వండి

అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలించండి



హైదరాబాద్,**డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):** ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. అందుకే ముఖ్యమైన విభాగాలకు ఒక పాలసీని తీసుకున్నాం. రాష్ట్రానికి ఒక పాలసీ ఉండాలని తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశామన్నారు.**మిగతాది** 2లో...

# కెసిఆర్ ధోరణి మార్చుకో

తోలు వలుస్తామంటే ఎవ్వరూ భయపడరు

అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారు

ఘాటుగా స్పందించిన డిప్యూటీ సిఎం భట్టి



ఖమ్మం,**డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. శాసనసభకు వచ్చే ధైర్యం లేని వారు, బయట ఉండి అడ్డగోలుగా మాట్లాడటం తగదని ఆయన హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. 2లో...

## బంగ్లాదేశ్‌లో అల్లర్లు..హిందువుల ఊచకోత

బంగ్లా హైకమిషన్ ముందు విహెచ్‌పి ఆందోళన



న్యూఢిల్లీ,,**డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):** బంగాలో అల్లర్లు, హిందువలుపై ఊచకోతలకు నిరసనగా విహెచ్‌పి ఆందోళనకు దిగింది. దేశ రాజధాని ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ వద్ద మంగళవారంనాడు తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. బంగ్లాలో హిందువులపై దాడులను ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్దఎత్తున బంగ్లా హైకమిషన్ కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా **మిగతా** 2లో...

## వైకుంఠ ఏకాదశికి పకడ్బందీగా ఏర్పాట్లు

శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

దర్శనాల్లో సామాన్య భక్తులకే పెద్ద పీట

తొలి మూడు రోజులు టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం

చివరి ఏడు రోజుల్లో సర్వ దర్శనం

టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్



తిరుమల,**డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):** తిరుమల శ్రీవారి ఆలయంలో 30 తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి **మిగతా** 2లో...

# ఫోన్‌ట్యాపింగ్ కేసు కీలక మలుపు!

- కేసీఆర్, హరీశ్‌రావులకు నోటీసులు ఇచ్చే యోచనలో సిట్:

- మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి, ఐపీఎస్ అనిల్ కుమార్‌లను కూడా ప్రశ్నించే అవకాశం

-నాలుగో రోజు కొనసాగిన ప్రభాకర్‌రావు విచారణ



2లో.



# దమ్ముంటే సహకార ఎన్నికలు నిర్వహించండి

నామినేటెడ్ పద్ధతిలో భర్తీకి సర్కార్ యత్నం

ఓటు వేసే సమయమొస్తే రైతులు కర్రుకాల్చి వాతలకు సిద్ధం

నల్లగొండలో సర్పంచ్‌ల తో సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

నల్లగొండ,**డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన '420' హామీలను అమలు చేయలేక, ప్రజలకు ముఖం చూపించలేక సహకార ఎన్నికల నిర్వహణ నుంచి తప్పించుకుంటోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సర్కారు నామినేటెడ్ పద్ధతిలో 'సహకార' పదవులు నింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు ఓటేసే అవకాశం ఇస్తే కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయయని అన్నారు.**మిగతాది** 2లో...



# పల్లెవెలుగుతో సహా కొత్త ఈవీ బస్సులన్నీ ఏసీవే

## : సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

వచ్చే ఆర్థిక సంవత్సరంలో 1,450 ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు నిర్ణయం

ఐదేళ్లలో 8,819 డీజిల్ బస్సుల స్థానంలో కొత్త ఈవీ బస్సులు


గోదావరి పుష్కరాల కోసం జిల్లాల్లో ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సూచన

2లో.

# తెలంగాణ రైజింగ్ స్పష్టమైన విజన్

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్పష్టమైన విధి విధానాలతో మేము ముందుకు వెళ్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు. ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల హోచ్‌వోడీలు వెరిఫై చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పక్రియను జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. '

# సుప్రీంకోర్టులో ఏఎస్‌జీగా కనకమేడల

## కేంద్ర ప్రభుత్వంలో టీడీపీ నేతకు కీలక పదవి

న్యూఢిల్లీ,**డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్ర కుమార్‌కు కేంద్ర ప్రభుత్వంలో కీలక పదవి లభించింది. సుప్రీంకోర్టులో అదనపు సొలిసిటర్ జనరల్‌గా (ఏఎస్‌జీ) ఆయన్ను నియమిస్తూ కేంద్ర న్యాయశాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగనున్నారు. ఈ నియామకంతో కనకమేడల సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కీలక కేసుల్లో వాదనలు వినిపిస్తారు. అదనపు సొలిసిటర్ జనరల్ పదవి కేంద్ర ప్రభుత్వ న్యాయవ్యవస్థలో అత్యంత ముఖ్యమైనది. అటార్నీ జనరల్, సొలిసిటర్ జనరల్‌కు సహాయకుడిగా వ్యవహరిస్తూ, సుప్రీంకోర్టు, హైకోర్టులలో ప్రభుత్వం తరఫున వాదించాల్సి ఉంటుంది.
కనకమేడల రవీంద్ర కుమార్‌కు న్యాయ, రాజకీయ రంగాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. ఆయన సీనియర్ న్యాయవాదిగా సుప్రీంకోర్టు, హైకోర్టులలో పలు కీలక కేసులను వాదించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున కూడా గతంలో వాదనలు వినిపించారు. రాజ్యాంగం, పరిపాలన అంశాలపై ఆయనకు మంచి పట్టు ఉంది. 2018 నుంచి 2024 వరకు టీడీపీ తరఫున రాజ్యసభ సభ్యుడిగా పనిచేసి, పార్లమెంటులో చురుకైన పాత్ర పోషించారు. టీడీపీ లీగల్ సెల్‌లోనూ కీలక బాధ్యతలు నిర్వర్తించారు.
ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఈ నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వంలో టీడీపీ కీలక భాగస్వామిగా ఉన్న తరుణంలో, ఆ పార్టీకి చెందిన నేతకు ఇంతటి ముఖ్యమైన న్యాయ పదవి దక్కడం రాజకీయంగా కీలక పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు. దీనివల్ల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కేసుల్లో బలమైన న్యాయ ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉందని చెబుతున్నారు.

## పల్లెవెలుగుతో సహా కొత్త

# ఈవీ బస్సులన్నీ ఏసీవే

అమరావతి,**డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):**
ఏపీఎస్ఆర్టీసీలో ఇకపై కొత్తగా ప్రవేశపెట్టే ఎలక్ట్రిక్ బస్సులు 'పల్లెవెలుగు'కు చెందినవైనా తప్పనిసరిగా ఏసీవే అయ్యుండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టదలచిన 1,450 బస్సులు కూడా ఈవీనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి కొత్త ఎలక్ట్రిక్ బస్సు తప్పనిసరిగా ఏసీ సౌకర్యంతో ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో తిరిగే 'పల్లెవెలుగు' బస్సులకు కూడా ఈ నిబంధన వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసీలో ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిక్ బస్సుల రోడ్‌మ్యాప్‌పై మంగళవారం నాడు సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 1,450 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయాలని నిర్ణయించారు. రాబోయే ఐదేళ్లలో మొత్తం 8,819 డీజిల్ బస్సుల స్థానంలో దశలవారీగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టే ప్రణాళికకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. 8 ఏళ్లకు పైబడిన పాత బస్సులను కూడా ఈవీలుగా మార్చాలని నిర్దేశించారు.
రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని, గోదావరి జిల్లాల్లో ముందుగా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని చంద్రబాబు సూచించారు. ఇందుకు సంబంధించిన టెండర్లను వెంటనే పిలవాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి – మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం' పథకం వల్ల పెరిగిన ప్రయాణికుల రద్దీని తట్టుకునేందుకు కొత్త బస్సులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# బంగ్లాదేశ్‌లో అల్లర్లు..హిందువుల ఊచకోత

## బంగ్లా హైకమిషన్ ముందు విహెచ్‌పి ఆందోళన

న్యూఢిల్లీ,**డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):**
ఢిల్లీ పోలీసులు హైకమిషన్ కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రదర్శకులు బారికేడ్లను నెట్టుకుని లోపలకు దూసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఢాకాలో జరిగిన ఘటనను నిరసిస్తూ ప్రదర్శకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. వీహెచ్‌పీతో పాటు పలు హిందూ సంస్థలు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నాయి. బంగ్లాదేశ్‌లోని మయమన్ సింగ్ జిల్లాలో గత వారం దీపు చంద్ర దాస్ అనే 25 ఏళ్ల హిందూ యువకుడిని దుండగులు గతవారంలో దారుణంగా కొట్టిచంపారు. చెట్టుకు వేలాడదీసి ఉరితీశారు. అనంతరం మృతదేహాన్ని రోడ్డుపై పడేసి నిప్పుపెట్టారు. ఈ ఘటనపై భారత్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ దేశాలు సైతం ఈ ఘటనను తీవ్రంగా ఖండించాయి. దీపు చంద్రదాస్ దారుణ హత్యతో ప్రమేయమున్న 12 మందిని బంగ్లా పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు.
బంగ్లాదేశ్‌లో గత ఏడాది షేక్ హసీనా ప్రభుత్వం గద్దెదిగడానికి దారితీసిన విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించిన షరీఫ్ ఒస్మాన్ హాదీపై గుర్తుతెలియని వ్యక్తులు ఇటీవల కాల్పులు జరపడం, సింగపూర్‌లో చికిత్స పొందుతూ అతను కన్నుమూయడంతో దేశ వ్యాప్తంగా హింసాకాండ చెలరేగింది. దీనికి కొనసాగింపుగా నేషనల్ సిటిజన్ పార్టీ యువనేత మొతలేబ్ సిక్దార్‌పై సోమవారంనాడు గుర్తుతెలియని సాయుధుడు కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో అతని తల ఎడమ వైపు తూటా దూసుకెళ్లింది. ప్రస్తుతం ఆసుపత్రిలో సిక్దార్ చికిత్స పొందుతున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న బంగ్లాదేశ్‌లో పార్లమెంట్ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.
-------------

# ఫోన్‌ట్యాపింగ్ కేసు కీలక మలుపు!

## - కేసీఆర్, హరీశ్‌రావులకు నోటీసులు ఇచ్చే యోచనలో సిట్:

హైదరాబాద్, **డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):**
ఫోన్‌ట్యాపింగ్ కేసు మరో కీలక మలుపు తిరగబోతున్నది. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావులను ఈ కేసులో విచారించడానికి గానూ వారికి నోటీసులు ఇచ్చే యోచనలో సిట్ అధికారులు ఉన్నట్టు తెలిసింది. దీనికి సంబంధించి సిట్ అధిపతి, నగర పోలీసు కమిషనర్ వి.సి సజ్జనార్ తన తోటి విచారణాధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలిసింది. రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగినట్టు ఇప్పటి వరకు సిట్ జరిపిన దర్యాప్తులో బయట పడింది. ఈ కేసులో ఇప్పటి వరకు విచారించిన పోలీసు అధికారుల నుంచి అన్యాపదేశంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలోని కీలక నేతల ఆదేశాల మేరకే ఫోన్‌ట్యాపింగ్ జరిపినట్టు వాంగ్మూలాలనిచ్చిన విషయం తెలిసిందే.
తాజాగా సిట్ కస్టడీలో ఉన్న ఈ కేసులో ప్రధాన నిందితుడు ఎస్ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావు విచారణలో సైతం తన పైఅధికారుల ఆదేశాల మేరకే ఫోన్‌ట్యాపింగ్ జరిపినట్టు సిట్ అధికారులు వెల్లడించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో అన్ని కోణాల నుంచి విచారిస్తున్న సిట్ అధికారులు.. జరిగిన ఫోన్‌ట్యాపింగ్‌లు దాదాపుగా రాజకీయపరమైనవే కావడం, వాటి వెనుక రాజకీయ దురుద్దేశాలే ఎక్కువగా ఉన్నాయనే అభిప్రాయానికి వచ్చేలా ఉండటంతో సిట్ అధికారులు దీనిని రాజకీయ కోణంలో కూడా చూస్తున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఎమ్మెల్యే హరీశ్‌రావులను విచారించాలనే యోచన సాగిస్తున్నట్టు తెలుస్తోంది. దీనిపై ఒకట్రెండ్రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశమున్నదని సమాచారం. అదేసమయంలో ప్రభాకర్‌రావు ఎస్ఐబీ ఓఎస్డీగా ఉన్న సమయంలో రాష్ట్ర డీజీపీగా పని చేసిన మహేందర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పని చేసిన అదనపు డీజీ అనిల్ కుమార్‌లను సైతం విచారించడానికి సిట్ సన్నాహాలు చేస్తున్నట్టు తెలిసింది. ఇక మంగళవారం నాలుగో రోజు తమ కస్టడీలో ఉన్న ప్రభాకర్‌రావును ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో ఇమిడి ఉన్న కొలిక్కిరాని వ్యవహారాలపై సిట్ అధికారులు విచారించారని సమాచారం.

# దమ్ముంటే సహకార ఎన్నికలు నిర్వహించండి

(మొదటి పేజి తరువాయి)

జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలను కూడా ప్రభుత్వం భయంతోనే వాయిదా వేస్తోందని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో సర్పంచులు, వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కార్యకర్తలకు దిశానిర్దేశంచేస్తూ.. అర్జునుడు చిలుక కన్నును లక్ష్యంగా చేసుకున్నట్టు.. మన దృష్టి కూడా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలుపైనే ఉండాలని కేటీఆర్ సూచించారు. ఎన్ని కేసులు పెట్టినా, జైలుకు పంపినా భయపడేది లేదని, నల్లగొండ, మహబూబ్‌నగర్ రైతాంగానికి న్యాయం జరిగే వరకు మన పోరాటం ఆగవద్దని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా మంత్రులకు సాగునీటిపై కనీస అవగాహన లేదని, అబద్దాలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పే సత్తా ప్రభుత్వానికి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. నల్లగొండ జిల్లాలో జరిగిన సర్పంచులు, వార్డ్ మెంబర్ల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం 90 శాతం పూర్తిచేస్తే.. మిగిలిన 10 శాతం పనులను కూడా ఈ ప్రభుత్వం పూర్తిచేయలేదని విమర్శించారు.
కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే కేసీఆర్ గర్జిస్తున్నారని, ఆయన గర్జనకు సమాధానం చెప్పలేక, ప్రజల దృష్టిని మళ్లించడానికి కేసుల పేరుతో నిరాధారమైన లీకులు ఇస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నిజంగానే మేలుచేసి ఉంటే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేదని, కానీ ఓటమి భయంతో ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని విమర్శించారు. నామినేటెడ్ పద్ధతిపై ఆయన ధ్వజమెత్తారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను చూసి భయంతో ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లడంలేదని, నామినేటెడ్ పద్ధతిలో పదవులను భర్తీ చేస్తూ కాలక్షేపం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలు పెడితే రైతులు తగిన బుద్ధి చెబుతారనే భయం ముఖ్యమంత్రిలో ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయదారులు, కూలీలు ప్రభుత్వంపై తీవ్ర కోపంతో ఉన్నారని, ఆ ప్రభావం ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. రైతుబంధు, కౌలు రైతులకు ఆర్థిక సాయం, రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయల భరోసా వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కేసీఆర్‌పై నిరాధారమైన కేసుల లీకులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే.. రైతులకు మంచి చేశామన్న నమ్మకం ఉంటే.. సహకార ఎన్నికలు పెట్టాలని సవాల్ విసిరారు. ఎన్నికల నుంచి కాంగ్రెస్ ఎన్ని రోజులు తప్పించుకున్నా, ప్రజాక్షేత్రంలో ఆ పార్టీని నిలదీయడం ఖాయమని కేటీఆర్ స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపట్ల చిత్తశుద్ధితో ఉంటే వెంటనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ కేవలం కాలక్షేప రాజకీయాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రికి దమ్ముంటే, కేసుల గురించి వెనుక నుండి లీకులు ఇవ్వడం మానేసి, నేరుగా కెమెరా ముందుకు రావాలని, ఏ కేసు పెడుతున్నారో చెప్పాలని సవాల్ విసిరారు. హోంమంత్రి కూడా ఆయనే కాబట్టి ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని, శిఖండి రాజకీయాలు చేయడం తగదని విమర్శించారు. ప్రజా ప్రయోజనాలకంటే కేవలం కేసుల చుట్టూనే ప్రభుత్వాన్ని తిప్పుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, భూపాల్ రెడ్డి, రవీంద్ర కుమార్ నాయక్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. వీరితోపాటు మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, నాయకులు చెరుకు సుధాకర్, ఒంటెద్దు నరసింహారెడ్డి, ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.



# వైకుంఠ ఏకాదశికి పకడ్బందీగా ఏర్పాట్లు

(మొదటి పేజి తరువాయి)

వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను పవిత్రమైన పరిమళ జలాన్ని ప్రోక్షణ చేసి, నీటితో శుభ్రం చేశారు. ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ, సాధారణంగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి టీటీడీ చేసిన ఏర్పాట్ల గురించి ఈవో మాట్లాడుతూ డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాల కోసం పగడ్బంది ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రెండు నెలలుగా అధికార యంత్రాంగం తనిఖీలు నిర్వహించి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రతా ఏర్పాట్లు, అన్న ప్రసాదాలు, వసతి, క్యూ లైన్ల నిర్వహణ, పార్కింగ్ సౌకర్యాలపై ప్రణాళికలు సిద్ధం చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం మేరకు వైకుంఠ ఏకాదశిపై ప్రత్యేక బోర్డు సమావేశం నిర్వహించి సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి, 31న వైకుంఠ ద్వాదశి, జనవరి 1వ తేదీలకు సామాన్య భక్తులకు ఈ–డిప్ విధానం ద్వారా దర్శన టోకెన్లు కేటాయించామన్నారు. భక్తులందరికీ అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఐదు రోజుల పాటు ఈ–డిప్ రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పించామన్నారు. దాదాపు 24 లక్షల మంది భక్తులు ఈ–డిప్ కు రిజిస్ట్రేన్ చేసుకోగా మొదటి మూడు రోజులకు 1.89 లక్షల భక్తులను ఈ–డిన్ ద్వారా ఎంపిక చేసి టోకెన్లు కేటాయించామని తెలిపారు. ఈ మూడు రోజులకు టోకెన్లు పొందిన భక్తులకు నిర్దేశిత తేది, సమయాన్ని కేటాయించడం జరిగిందని, ఆ సమయం ప్రకారమే భక్తులు దర్శనానికి వస్తే ఎలాంటి ఇబ్బంది కలగకుండా రెండు గంటల్లోనే దర్శనభాగ్యం కలుగుతుందని అన్నారు. ఈ–డిప్ ద్వారా టోకెన్ పొందలేని భక్తులు జనవరి 2 నుండి 8వ తేది వరకు సర్వ దర్శనం క్యూ లైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. మొదటి మూడు రోజులు మాత్రమే ఈ–డిప్ విధానంలో టోకెన్లు కేటాయించామని, చివరి ఏడు రోజులు భక్తులు నేరుగా తిరుమలకు వచ్చి సర్వ దర్శనం క్యూలైన్ల ద్వారా వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. అదేవిధంగా జనవరి 2 నుండి 8వ తేది వరకు రోజుకు 15 వేల రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను, 1500 శ్రీవాణి దర్శన టికెట్లను ఆన్ లైన్ లో విడుదల చేశామని చెప్పారు. తిరుపతి, తిరుమల స్థానికులకు స్థానికుల కోటా కింద జనవరి 6,7,8 తేదీల్లో రోజుకు 5వేల టోకెన్లు జారీ చేయనున్నట్లు తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శనాలకు
అధిక సంఖ్యలో భక్తులు వచ్చే కారణంగా చంటి పిల్లల తల్లిదండ్రులు, వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, డిఫెన్స్ వంటి ప్రత్యేక దర్శనాలను రద్దు చేశామని చెప్పారు. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్న ప్రసాదాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. భద్రతకు సంబంధించి 3500 మంది పోలీసులు, 1150 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుని భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడతామన్నారు. భక్తులందరూ టీటీడీ సూచనలు పాటిస్తూ సంయమనంతో స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపా కటాక్షాలకు పాత్రులవ్వాలని ఈవో తెలియజేశారు.

# కెసిఆర్ ధోరణి మార్చుకో

(మొదటి పేజి తరువాయి)

వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని 85 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ భారీ ఆధిక్యతతో ఉంది. గతంలో ఏ రాజకీయ పార్టీని కూడా ప్రజలు ఇంత పెద్ద ఎత్తున దీవించలేదు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల పక్షాన నిలబడటం వల్లే ప్రజలు స్వచ్ఛందంగా మాకు మద్దతు ఇస్తున్నారు అని ఆయన వివరించారు. ముఖ్యంగా 65 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన 'తోలు వలుస్తాం' అనే వ్యాఖ్యలను భట్టి తీవ్రంగా ఖండించారు. తోలు తీసుకునే ఉద్యోగం నువ్వు ఎప్పుడు తీసుకున్నావు కేసీఆర్? పదిమందిని కూర్చోబెట్టుకొని తోలు వలుస్తానంటే ఇక్కడ ఎవరూ భయపడే వారు లేరు. నువ్వు అడ్డగోలుగా మాట్లాడినా, మేము మాత్రం దిగజారి ప్రవర్తించము. మా అభివృద్ధి చాటల ద్వారానే మీకు సమాధానం చెబుతాం' అని భట్టి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభకు వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన బాధ్యతను కేసీఆర్ విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. సభకు వచ్చే ధైర్యం లేకనే బయట ఉండి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు.
గతంలో జరిగిన ఎన్నికలకు, ఇప్పుడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలకు చాలా తేడా ఉందని భట్టి విక్రమార్క అన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా, పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని, అందుకు ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన మద్దతు ఇచ్చారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల
కంటే మెరుగైన ఫలితాలను ప్రజలు ఇచ్చారని, ఇప్పటికైనా కేసీఆర్ తన ధోరణి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల తీర్పును గౌరవించాల్సింది పోయి, విమర్శలకే పరిమితం కావడం ప్రతిపక్షాలకు తగదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు

# నాలుగు కాళ్ల కోడి పిల్ల..

## గ్రామస్తుల కుతూహలం




**గణపురం/డిసెంబర్23 (జర్నలిస్ట్ వార్త):**గణపురం మండల కేంద్రానికి సమీపంలోని బుర్రకాయల గూడెం గ్రామానికి చెందిన అంబటి సమ్మయ్య అనే రైతు ఇంట్లో పెంచుకుంటున్న ఓ కోడి నాలుగు కాళ్లతో పిల్లను పెట్టటంతో గ్రామంలో ఆశ్చర్యం నెలకొంది. సమ్మయ్య ఇంట్లో పెంచుకుంటున్న కోడికి 20 గుడ్లను పొదిగేయగా వాటిలో ఓ కోడి పిల్ల విచిత్రంగా నాలుగు కాళ్లతో బయట పడింది. ఈ దృశ్యం చూసిన వారు నమ్మలేక మరోసారి పరిశీలించారు. నాలుగు కాళ్లు ఉన్నా ఆ కోడి పిల్ల సాధారణంగా నడుస్తూ ఉందట. ఈ విశేషం తెలిసిన వెంటనే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా క్యూరియాసిటీతో చూడటానికి వచ్చారు.

# స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



**రాయపర్తి/డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):**సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ లో ఈనెల 18 నుండి 20 వరకు జరిగిన స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ పోటీలలో మండల కేంద్రానికి చెందిన సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి స్టేట్ లెవెల్ ఓరల్ ఛాంపియన్షిప్ గా జోన్ ఫోర్ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత, ఉపాధ్యాయుల బృందం వారిని అభినందించారు. వాలీబాల్ పోటీలో సిరి చందన, చెస్ లో దిలీషా, హ్యాండ్ బాల్ పోటీలో కీర్తన, వర్షిని తేజ, చందన వర్షిత, కోకో పోటీల్లో లాస్యనందిని, మన్వితలు ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులను సాధించారు.

# సర్పంచ్ భూక్యా శ్రీదేవిసమ్మయ్య ను సన్మానించిన ఎంపీ బలరాం నాయక్



**రాయపర్తి/డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని బాలు నాయక్ తండా గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన భూక్యా శ్రీదేవిసమ్మయ్య దంపతులను మంగళవారం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాం నాయక్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యుడు బలరాం నాయక్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాబివృద్ధికి పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు తదితరులు

# శంకుస్థాపన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**తల్లాడ/డిసెంబర్23(జర్నలిస్ట్ వార్త):**మండలం పాత పినపాక గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి స్టేజి పినపాక వద్ద ఘనంగా స్వాగతం పలికారు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ . ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులుసత్తుపల్లి నియోజకవర్గ ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాప అప్పయ్య,జక్కంపూడి కిషోర్, శరత్, సర్పంచ్,గుర్రం శీను,రోశయ్య,పాల్గొన్నారు

# ఎస్‌హెచ్‌ఓతో సాయి పేట సర్పంచ్ భేటీ



**ధర్మసాగర్ /డిసెంబర్ 23 (జర్నలిస్ట్ వార్త):**
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని సాయి పేట గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన ఆడాలి లక్ష్మీ నాగరాజు మంగళవారం తన పాలకవర్గ సభ్యులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ శ్రీధర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ సహకారం ఎంతో అవసరమని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖతో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. స్పందించిన ఎస్‌హెచ్‌ఓ శ్రీధర్ రావు గ్రామ పాలనకు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోగాల రాజేందర్, మాజీ సర్పంచ్ ముక్కెర మల్లేష్, వార్డు సభ్యులు ప్రకాశ్, యుగేందర్, సురేందర్, సుమన్, గ్రామానికి చెందిన దద్దు శరత్‌తో పాటు పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సర్పంచ్ బోడ మౌనిక బాలకృష్ణ సన్మానించిన, దీవెల రామకృష్ణ,

**తల్లాడ/డిసెంబర్23 (జర్నలిస్ట్ వార్త):**
మండల పరిధిలోవెంగన్నపేట గ్రామంలో సర్పంచ్ ఎన్నికల లో ఉమ్మడిగా నిలబెట్టిన కాంగ్రెస్ అభ్యర్థి బోడ మౌనిక బాలక్రిష్ణ నీ అధిక మెజార్టీ తో గెలిపించిన గ్రామ ప్రజలకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దివేల రామకృష్ణ ,వెంగన్నపేట సర్పంచ్ బోడా మౌనిక బాలక్రిష్ణ కు మరియు ఉప సర్పంచ్ బోడా శ్రీను కు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించారు. జరగబోవు గ్రామ అభివృద్ధి కొరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి నిధులు మన గ్రామానికి తెప్పిస్తాను, మేనిఫెస్టోలో అంశాలను చేసి తీరుతాము అని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వటం జరిగింది. ఈ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిని గెలిపించడం కొరకు అహర్నిశలు కష్టపడిన గ్రామ పెద్దలను, నాయకులను, శాలువాలతో సత్కరించారు.

# కాంగ్రెస్ లో చేరిన మొరిపిరాల సర్పంచ్ నాగరాజు



**రాయపర్తి/డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని మొరిపిరాల గ్రామ సర్పంచ్ పెద్దగోని నాగరాజు మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంతో స్వతంత్రంగా గెలుపొందిన నాయకులు కాంగ్రెస్ కుటుంబంలో చేరడం సంతోషకరమని తెలిపారు. నాగరాజు చేరికతో మొరిపిరాల గ్రామంతో పాటు మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కుందూరు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చర్చి పాస్టర్ కి స్వీట్ బాక్స్ అందజేసిన బొంతు భాస్కరరావు



**వేంసూరు/డిసెంబర్23 (జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రమైన వేంసూరులో క్రిస్మస్ వేడుకల లో చర్చి పాస్టర్లకి స్వీట్స్ అందజేసి తెలుగుదేశం పార్టీ రైతు సంఘం నాయకులు బొంతు భాస్కరరావు, క్రైస్తవ సోదర సోదరీమణులకి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భాస్కరరావు, బోలే, మధు ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు శీను, కిరణ్ సన్మానించిన కాప అప్పయ్య



**తల్లాడ/డిసెంబర్23(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం పాత పినపాక గ్రామంలో గుర్రం శ్రీను నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాపా అప్పయ్య ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో పంచాయతీ ఎలక్షన్లో గెలుపొందిన పాత పినపాక గ్రామపంచాయతీ సర్పంచ్ గుర్రం శ్రీను కి, మల్లవరం గ్రామపంచాయతీ కటికి కిరణ్ కుమార్ కి కాపా అప్పయ్య చేతుల మీదుగా శాలువాతో సత్కరించి ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వారికి శు భాకాంక్షలు తెలియజేసిన వారిలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ , ఏరువ గోపాలరావు, మువ్వ రోశయ్య, లక్ష్మీనారాయణ, కాపా రామారావు, కుప్పల నరసింహారావు, కాపా మహేష్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సి.ఎం.భట్టి విక్రమార్కను కలిసిన వైరా మార్కెట్ వైస్ చైర్మన్ కాపు సుధాకర్,



**తల్లాడ/డిసెంబర్23(జర్నలిస్ట్ వార్త):** కల్లూరు మండలంలో ఉన్న రైతులకు, రైతు కూలీలకు, సామాన్యులకు ఎవరికైనా విద్యుత్ చాలా కీలకమని అన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా ఉంటే మంచి పంటలు పండుతాయని, సబ్ స్టేషన్ నిర్మాణం ద్వారా మెరుగైన విద్యుత్ సరఫరా అందుతుందని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని , సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 55 వేల 588 కుటుంబాలకు గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వం ఇప్పటివరకు పేదలు, రైతుల తరపున 123 కోట్ల రూపాయలను విద్యుత్ సంస్థకు చెల్లించడం జరిగిందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను గత పాలకులు మోసం చేస్తే, మన ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 ఇండ్ల చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పేద ప్రజలు ఆత్మ గౌరవంతో ఉండేలా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం శీను, రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధిలో ముందుంచుతా

## -సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు



**వైరా/డిసెంబర్23(జర్నలిస్ట్ వార్త):**
గ్రామాన్ని అభివృద్ధిలో ముందుంచుతానని సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు అన్నారు .కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో స్టేజీ సిరిపురం గ్రామాన్ని అభివృద్ధిలో ముందుంచుతానని నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్ తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు, మిఠాయిలు పంచటం జరిగింది. రాజకీయాలకతీతంగా తనను కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని పార్టీల నాయకులు, గ్రామ ప్రజల సలహాలు, సూచనలు మేరకు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. సర్పంచ్ గా అవకాశం కల్పించినందుకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ , సన్మాన కార్యక్రమంలో నాగరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారులక్ష్మి, వెంకటేశ్వరరావు, , వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పంచాయితీ శాఖపాల్గొన్నారు.

# క్రీస్తు సంఘం చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు: పాస్టర్ ఇశ్రాయేలు



**తల్లాడ/డిసెంబర్23(జర్నలిస్ట్ వార్త):** కల్లూరు మండల పరిధిలోయజ్ఞం నారాయణపురంలో క్రీస్తు సంఘం చర్చిలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు పాస్టర్ ఇజ్రాయిల్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మను, అతను అందించినటువంటి సందేశాన్ని ప్రేమ, శాంతి,క్షమాపణ వంటి గుణాలనుప్రతిఒక్కరిలోఅలమరుచుకోవాలి అనిసందేశాన్ని మహిళలకు బోధతెలియజేశారు. అనంతరంఉ మహిళలకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీలిమ ,ప్రశాంతి ,ప్రియాంక, వరలక్ష్మి, పాల్గొనడం జరిగింది. , విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. శాంటా క్లాస్ వేషధారణలో విద్యార్థులు అందరి దృష్టిని ఆకట్టుకుంది.

# మల్లక్‌పల్లిలో కాంగ్రెస్ సర్పంచ్ ఘన విజయం

## 927 ఓట్ల భారీ మెజార్టీతో గిన్నారపు లత రామస్వామి గెలుపు




**మల్లక్‌పల్లి । డిసెంబర్ 23 (జర్నలిస్ట్ వార్త):**
మల్లక్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గిన్నారపు లత రామస్వామి 927 ఓట్ల అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించారు. సోమవారం అధికారికంగా సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రమ శక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునిగేలా అశోక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరపాక ఏలీయా, డా. బింరెడ్డి రాజు తదితరులు కలిసి గిన్నారపు లత రామస్వామిని శాలువాతో, పూలబొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గిన్నారపు లత రామస్వామి మాట్లాడుతూ,గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. సీసీ రోడ్లు, సైడ్ మోరీలు, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు మల్లక్‌పల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గిన్నారపు రవి, సమ్మయ్య, ఎల్లస్వామి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# మహాత్మాగాంధీ పేరు మార్చడం గాంధీని అవమానపర్చడమే

## -సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి

**నర్సంపేట డిసెంబర్ 23( జర్నలిస్ట్ వార్త):**దేశావ్యాప్తంగా కొట్లాడి సాధించుకున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకునేందుకు గ్రామీణ ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి హన్మకొండ శ్రీధర్ పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చడాన్ని నిరసిస్తూ సిపిఎం నర్సంపేట కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో వరంగల్ రోడ్డు కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ..ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూనుకున్నదని విమర్శించారు. కేంద్రం తన వాటాను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించుకోవడం, రాష్ట్రాల వాటాను 10 శాతం నుంచి 40 శాతానికి పెంచడం అందులో భాగమేనని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వనరులను లాక్కున్న మోడీ సర్కారు మళ్లీ భారం మోపడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. పనిముట్లు ఇచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని ముసాయిదా బిల్లులో పేర్కొనడం దుర్మార్గమని విమర్శించారు. పట్టణ ప్రాంతాలకు ఉపాధి



హామీ చట్టాన్ని విస్తరించాలనే డిమాండ్ ను పట్టించుకోకుండా ఉన్న కూలీల సంఖ్యను తగ్గిస్తున్నదని ఎత్తిచూపారు. మహాత్మాగాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని వీబీ జీ రామ్‌జీ గా మార్చడాన్ని తప్పుబట్టారు. ఇలా చేయడం అంటే గాంధీని అవమానపర్చడమేనన్నారు. దాన్ని యధావిధిగా చట్ట రూపంలోనే ఉంచి నిధులను పెంచాలనీ, పేరును మార్చొద్దని డిమాండ్ చేశారు. ఆ చట్టం పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు చేస్తామని ప్రకటించారు. ఉపాధి పనిదినాలను 200 రోజులకు పెంచాలనీ, రోజువారీ కూలి రూ.600గా నిర్ణయించాలని సూచించారు. ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్‌లో 2.5 లక్షల కోట్ల రూపాయలను కేటాయించాలని డిమాండ్ చేశారు. రాముడి సెంటిమెంట్, మతం మత్తులో ప్రజలను ముంచి దేశ సంపదను మోడీ సర్కారు కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని విమర్శించారు. అందులో భాగంగానే కార్పొరేట్లకు, భూస్వాములకు ఆంటకంగా ఉన్న చట్టాలను నిర్వీర్యం చేస్తూ పోతున్నదని విమర్శించారు. ఓ పక్కన ఇందిరాగాంధీ, నెహ్రూ, గాంధీ మీద రాజకీయ దాడి చేస్తూనే మరోవైపు దేశంలో వామపక్షలు లేకుండా చేయాలని బీజేపీ చూస్తోందన్నారు. ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం అన్ని పార్టీలను కలుపుకుని ఐక్య పోరాటాలు చేస్తామని ప్రకటించారు. ప్రజలకు గ్యారెంటీ, భరోసానిచ్చే చట్టాలను నిర్వర్యం చేస్తూ పేదల హక్కుల మీద మోడీ సర్కారు దాడి చేస్తున్నదని విమర్శించారు. జాయింట్ పార్లమెంటరీ, స్టాండింగ్ కమిటీలో కనీసం చర్చకు పెట్టకుండా ఏకపక్షంగా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కలకోట అనిల్ , ఎస్కె అన్వర్, పెండ్యాల సారయ్య, వజ్జంతీ విజయ, ఉదయగిరి నాగమణి, లక్క రాజు, జినుకల సుదర్శన్ యాక లక్ష్మీ ఉదయగిరి సరిత, దాసరి నరేశ్, వేములపల్లి సుధాకర్, ఎల్లయ్య, నర్సింహ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా కొలువు తీరిన సర్పంచులతో పాటు పంచాయతీ కార్యదర్శులకు

# చెక్ పవర్ ఇచ్చేందుకు రంగం సిద్ధమైందా..?




**తల్లాడ/డిసెంబర్23(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణ వ్యాప్తంగా పేరుకుపోయిన బకాయిలు..? విద్యుత్ లైట్లు.. బ్లీచింగ్ పౌడర్లు లాంటి బిల్లు లు లక్షలాదిగా పేరుకుపోయినట్లు సమాచారం. గతంలో సర్పంచులు గా పనిచేసిన సమయంలో ఆనాటి పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేసి పరిపాలన కొనసాగించినట్లు తెలుస్తోంది కాలక్రమమైన బదిలీలు జరిగిన తర్వాత సంబంధిత దుకాణం దారులు నేటికీ నాటి పంచాయతీ కార్యదర్శులకు ఫోన్లు చేస్తున్నట్లు సమాచారం.కోతుల బెడద కుక్కలు మంచినీటి విద్యుత్ స్తంభాలు లాంటి సమస్యలతో కొలువుతీరిన పాలకవర్గాలు సర్పంచి, ఉప సర్పంచ్ కి చెక్ పవర్ ఉంటుందని ఆశల పల్లకిలో ఊరేగి ప్రమాణం స్వీకారం చేసిన తర్వాత.. సర్పంచ్ కు పంచాయతీ కార్యదర్శి చెక్ పవర్ ఇచ్చే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. దీంతో మాకు మిగిలింది ఏమిటి అంటూ కొందరు ఉప సర్పంచ్లు అసహనం వ్యక్తం చేస్తున్న నేపథ్యం.

## మండలంలో యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయి

### .-రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

### -మండల వ్యవసాయ అధికారి కే.రాజు.



**బయ్యారం/డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):**బయ్యారం మండలంలో రబీ పంట కాలంలో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్న మండల రైతులు యూరియా కోసం గతంలో మాదిరిగా ఆందోళన చెందవలసిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి కే.రాజు అన్నారు. మండలంలో రైతుల రబీ పంట కాలం నమోదు ప్రకారం యూరియా ఎంత మేరకు అవసరం ఉందో జిల్లా వ్యవసాయ అధికారులకు తెలియజేయడం జరిగిందని,రైతులకు సరిపడ కావలసిన యూరియాను అందిస్తామని అన్నారు.మండలంలో మూడు వేల యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని,మరో రెండు వేల బస్తాలు రానున్నట్లు తెలిపారు.రైతులు గమనించి వ్యవసాయ అధికారులకు సహకరించి తమ వ్యవసాయ పనులు చేసుకోవాలని కోరారు..

## రైతులకి జాతీయ రైతుల దినోత్సవం శుభాకాంక్షలు

### .-పుట్టకుంట సత్తిబాబు.



**బయ్యారం/డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):**రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని బయ్యారం మండల కేంద్రానికి చెందిన రైతు పుట్టకుంట సత్తిబాబు అన్నారు.దేశం ఆకలి తీర్చేందుకు తమ జీవితాలను అంకితం చేసిన అన్నదాతలందరికీ సత్తిబాబు జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 23 ను జాతీయ రైతుల దినోత్సవం (కిసాన్ దివస్) జరుపుకుంటారని,రైతుల సంక్షేమానికి అంకితభావంతో కృషి చేసిన మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా నిర్వహించబడుతుందన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థకు రైతులు వెన్నెముకలాంటివారు.ఆహార భద్రతను కాపాడడంలో గ్రామాల అభివృద్ధిలో రైతుల పాత్ర అమూల్యమైనది.వర్షాలు,ప్రకృతి విపత్తులు వంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ రైతులు దేశానికి ఆహారం అందిస్తున్నారన్నారు.ఈ సందర్భంగా మండలంలో రైతులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అని తెలిపారు.

## కొత్తపేట సర్పంచ్ ప్రవీణ్ నాయక్ ని సన్మానించిన ఇస్మాయిల్...

**బయ్యారం/డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):**



బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీకి ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా భూక్యా ప్రవీణ్ నాయక్ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా గంధంపల్లి బిస్మిల్లా ఫెర్టిలైజర్స్ అధినేత ఎస్ కే.ఇస్మాయిల్ కొత్తపేట నూతన సర్పంచ్ గా ఎన్నికైన భూక్యా ప్రవీణ్ నాయక్ ని మంగళవారం శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ అభివృద్ధి దిశగా ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఇస్మాయిల్ ఆకాంక్షించారు.ప్రజల విశ్వాసానికి అనుగుణంగా పని చేసి సర్పంచ్ లకు ఆదర్శంగా నిలవాలని ఇస్మాయిల్ సూచించారు.

## అక్రిడేషన్ కమిటీల్లో యూనియన్లకు ప్రాతినిధ్యం




**హైదరాబాద్,డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడేషన్ ల జారీ కోసం నూతన మార్గదర్శకాలతో జి.వో. జారీ చేసింది. రాష్ట్ర స్థాయి కమిటీలో యూనియన్ల ఎంపిక కోరకు మంగళవారం పత్రిక నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. ఆ నోటిఫికేషన్ ప్రకారం అర్హులైన జర్నలిస్టు యూనియన్లు ఈ నెల 29వ తేదీ లోపు సమాచార శాఖ కమిషనర్ కు తమ ప్రతిపాదనలను అవసరమైన ధ్రువపత్రాలతో పాటు సమర్పించాల్సిందిగా సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అందరి ఆకలి తీర్చే వాడే రైతు.

### రైతు గౌరవం అంటే దేశ గౌరవం.

### విశ్వశాంతి లో రైతు దినోత్సవం.ఆదర్శ రైతు సురేష్ కు సన్మానం

**.సత్తుపల్లి/డిసెంబర్23(జర్నలిస్ట్ వార్త)**




:వ్యయం పెరిగినా వ్యవసాయం మరువని వాడు రైతు...పొలంలో నడుము మంచి దేశానికి వెన్నముకుగా నిలిచేవాడు రైతు...నేలను దైవంగా భావించేవాడు...పంటను ప్రాణంగా ప్రేమించేవాడు...అందరి ఆకలి తీర్చేవాడు రైతు....అని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు.“జాతీయ రైతు దినోత్సవం“ పురస్కరించుకుని సత్తుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో ఆదర్శ రైతు కారుమంచి సురేష్ ను సత్కరించారు. క్లబ్ అధ్యక్షులు గోగడ రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు మన దేశానికి వెన్నెముక లాంటివారు. రైతులు లేకపోతే అనేకమందికి ఆహారం, ఉపాధి లభించదు. రైతులు ఎండ, వర్షం, చలి అన్నీ తట్టుకుని సమస్యలు , అనేక కష్టాలు ఎదురైనా వారు సమాజం కోసం వ్యవసాయం కొనసాగిస్తారు. వస్త్ర పరిశ్రమ, ఆహార పరిశ్రమ, వాణిజ్యం వంటి రంగాలకు కూడా రైతులే ఆధారం. రైతుల తోనే దేశాభివృద్ధి సాధ్యం అన్నారు. అందుకే రైతులను గౌరవించాలి, వ్యవసాయ భూములను కాపాడాలి, ఆహారాన్ని వృథా చేయకూడదు.“రైతులు సంతోషంగా ఉంటే దేశం సంపన్నంగా ఉంటుంది.”ఆహార భద్రత రైతులపై ఆధారపడి ఉంటుంది.రైతులను గౌరవించడం అంటే దేశాన్ని గౌరవించడమే అన్నారు. వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు ను సత్కరించారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నిర్వాహకులు వెల్ది జగన్మోహన్రావు, జంగా సత్యనారాయణ, మందపాటి చెన్నారెడ్డి, సలీం, విద్యార్థులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు,

## -డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు





**ఖమ్మం/డిసెంబర్23(జర్నలిస్ట్ వార్త):**13 వేల 500 కోట్లతో 96 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ10 కోట్ల 53 లక్షల రూపాయల అంచనాతో చేపట్టిన మూడు 33/11 కె.వి. సబ్ స్టేషన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం.రైతులకు, ప్రజలకు పారిశ్రామికవేత్తలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం తల్లాడ మండలం పినపాక, అన్నారుగూడెం, కల్లూరు మండలం లింగాల గ్రామాల్లో 10 కోట్ల 53 లక్షల రూపాయల అంచనాతో చేపట్టిన మూడు 33/11 కె.వి. సబ్ స్టేషన్ ల నిర్మాణ పనులకు ఎన్.పి.డి.సి.ఎల్. సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ లతో కలిసి పినపాక గ్రామంలో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా సబ్ స్టేషన్ లను నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే అందించిన ప్రతిపాదన మేరకు తల్లాడ మండలం పినపాక, అన్నారు గూడెం, కల్లూరు మండలం లింగాల మూడు గ్రామాల్లో సబ్ స్టేషన్ లు మంజూరు చేసుకుని వాటి నిర్మాణ పనులకు భూమి పూజ చేసుకున్నామని తెలిపారు.తల్లాడ, కల్లూరు మండలంలో ఉన్న రైతులకు, రైతు కూలీలకు, సామాన్యులకు ఎవరికైనా విద్యుత్ చాలా కీలకమని అన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా ఉంటే మంచి పంటలు పండుతాయని, సబ్ స్టేషన్ నిర్మాణం ద్వారా మెరుగైన విద్యుత్ సరఫరా అందుతుందని అన్నారు.పేద ప్రజలకు ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని , సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 55 వేల 588 కుటుంబాలకు గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వం ఇప్పటివరకు పేదలు, రైతుల తరపున 123 కోట్ల రూపాయలను విద్యుత్ సంస్థకు చెల్లించడం జరిగిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్నాయని, దీని ఫలితంగా ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికలలో అత్యధిక స్థానాల్లో తాము గెలుపొందామని డిప్యూటీ సీఎం తెలిపారు. గతంలో ప్రతిపక్షం తరపున తాను ప్రజా సమస్యలపై అసెంబ్లీ వేదికగా అప్పటి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగిందని, ఒక రోజు కూడా సభకు గైర్హాజరు కాలేదని, ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా తన కర్తవ్యాన్ని నెరవేర్చడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని డిప్యూటీ సీఎం విమర్శించారు.గత ప్రభుత్వం పాటించిన విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిస్థాయిలో ధ్వంసమైనప్పటికీ ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాలకు 26 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశామని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు 13 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ నాణ్యమైన సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను గత పాలకులు మోసం చేస్తే, మన ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 ఇండ్ల చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పేద ప్రజలు ఆత్మ గౌరవంతో ఉండేలా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం రైతుల పక్షాన 12 వేల 500 కోట్ల రూపాయలు రైతుల తరపున విద్యుత్ శాఖకు చెల్లిస్తూ 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నా మని, నిరుపేదలకు రేషన్ కార్డులు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, దీనిని గమనించిన ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ విషం కక్కుతున్నారని, దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూలి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలకు గృహ అవసరాల కోసం 200 యూనిట్లు, రైతులకు వ్యవసాయ పనుల నిమిత్తం 24 గంటలు, ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నామని అన్నారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ దృష్ట్యా సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రావద్దని 33/11 కేవీ సబ్ స్టేషన్ లను నిర్మిస్తున్నామని అన్నారు.వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకొబ్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో
# ఘనంగా జాతీయ రైతు దినోత్సవం




### ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్

**నర్సంపేట/డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట లోని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఆధ్వర్యంలో క్రాప్ ప్రొడక్షన్ మరియు డైరీ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థులు కొన్ని రకాల విత్తనాలను నాటడం జరిగినది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ నవీన్ మాట్లాడుతూ దేశానికి సైనికుడు ఎంత అవసరమో రైతు కూడా అంతే అవసరమని రైతు యొక్క ప్రాముఖ్యతను కులంకుశంగా వివరించి చెప్పడం జరిగినది. విద్యార్థులు తమ తల్లిదండ్రులు వ్యవసాయ రంగంలో పడుతున్న కష్టాలను తెలుసుకొని మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి తెలుసుకుంటూ వారితో పంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిథిగా కళాశాలకు విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ. ఎన్. ఎస్ ఎస్ కోఆర్డినేటర్ జువాలజీ ప్రొఫెసర్ ఈసం నారాయణ మాట్లాడుతూ చదువుకున్న ప్రతి విద్యార్థికి ప్రభుత్వ ఉద్యోగాలు రావడం జరగదు కానీ ప్రభుత్వ ఉద్యోగం కంటే ఎక్కువగా సంపాదించుకోవచ్చు అని దానికి సులువైన మార్గం సేంద్రియ వ్యవసాయం రానున్న రోజుల్లో ఆరోగ్య అవసరాలకు రైతులందరూ సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి మళ్లించడంలో విద్యార్థులు ప్రముఖ పాత్ర నిర్వహించాలని తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎం రాంబాబు మరియు డైరీ సైన్స్ ఎండి నిజాముద్దీన్ క్రాప్ సెన్స్ ఫ్యాకల్టీ ఏ.రాకేష్, గ్లోరీ, ఎంఎంకె రైముద్దీన్ అడిషనల్ కంట్రోలర్ డాక్టర్ రాజీరూ మరియు డాక్టర్ పూర్ణచందర్, సతీష్, స్వప్న, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్ లను ఘనంగా సత్కరించిన పేరెన్స్ కమిటీ సభ్యులు




**పర్వతగిరి/డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):** నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్ లను ఘనంగా సత్కరించిన పేరెన్స్ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించారు. నెక్కొండ మండలం కాశ్న తండ గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా ఎన్నికలలో ఘన విజయం సాధించిన పేరెంట్స్ కమిటీ సభ్యులుపొన్నగంటి అశోక్ సర్పంచ్ గా ఘన విజయం సాధించిన శుభ సందర్భంగా...పొన్నగంటి అశోక్ ని పర్వతగిరి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల పేరెంట్స్ కమిటీ. మన స్కూల్ నుంచి ఒక పేరెంట్ సర్పంచ్ కావడం చాలా ఆనందంగా ఉందని తోటి పేరెంట్స్ తో తన ఆనందాన్ని పంచుకున్న వేళ. పేరెంట్స్ మిత్రులు స్వీట్లు తినిపిస్తూ ఘనంగా సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన తాజా మాజీ పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, కమిటీ సభ్యులు: బిర్రు కరుణాకర్, పొనగంటి స్వామి, జన్ను కుమారస్వామి, ఆరూరి అశోక్, ఎరుకల ప్రభాకర్, ములుగురు శంకర్, పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాల విద్యార్థికి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ద్వితీయ బహుమతి



**సత్తుపల్లి/డిసెంబర్23(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి బ్రాంచ్‌కు చెందిన త్రివేణి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎన్. లూకాస్ ప్రశస్త జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ద్వితీయ బహుమతిని సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. "మన ఆరోగ్యం మన చేతుల్లోనే" అనే థీమ్‌తో "క్యాన్సర్‌ను నివారిద్దాం (కాన్సల్ కాన్సర్)" అనే అంశంపై రూపొందించిన ప్రాజెక్ట్‌ను ఆయన అత్యంత ప్రతిభతో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన క్యాన్సర్ వ్యాధిని నివారించేందుకు తీసుకోవాల్సిన సులభమైన మార్గాలను వివరించడంతో పాటు, చాలా మందికి తెలియని అనేక ఉపయోగకరమైన వ్యాక్సిన్ల గురించి విపులంగా అవగాహన కల్పించారు. సమాజానికి ఎంతో ఉపయోగపడే విధంగా రూపొందించిన ఈ ప్రాజెక్ట్ న్యాయనిర్ణేతల ప్రశంసలను అందుకుని జిల్లా స్థాయి ద్వితీయ బహుమతికి ఎంపికైంది. ఈ విజయం సాధించిన సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ వీరేంద్ర చౌదరి విద్యార్థి ని ఘనంగా సన్మానించి, ఆయన ప్రతిభను ప్రశంసిస్తూ ఉజ్వల భవిష్యత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. బహుమతి స్వీకరణ అనంతరం విద్యార్థి మాట్లాడుతూ, ఈ విజయం తన ఒక్కరిదే కాదని పేర్కొంటూ, తనకు నిరంతరం వెన్నుదన్నుగా నిలిచిన పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. సరిత సహకారం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. అలాగే తన ప్రాజెక్ట్ విజయానికి మార్గదర్శకత్వం వహించిన సైన్స్ ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, ఎస్కే. బాబాఖాన్, వి. ఉషాశ్రీ ల సహకారం ఎంతో విలువైనదని కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా క్యాంపస్ ఇన్‌చార్జ్ వంశీ, అకడమిక్ ఇన్‌చార్జ్ పవన్ అందించిన ప్రోత్సాహానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయంతో సత్తుపల్లి త్రివేణి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## తిరుపతి దేవి కుంట చెరువును
# జిల్లా కలెక్టర్ ప్రత్యేక పరిశీలన...



**డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):** అనంతగిరి మండల కేంద్రంలో ఉన్న తిరుపతి దేవి కుంట చెరువు కబ్జాకు గురైందన్న మాజీ సర్పంచ్ వేనేపల్లి సరోజినమ్మ తన సర్పంచ్ హయాంలో ఈ అంశంపై కోర్టుకు వెళ్లారు... పరిగణలోకి తీసుకున్న కోర్టు విచారణ జరపవలసిందిగా జిల్లా కలెక్టర్కు సూచించింది... కోర్టు ఆదేశాల మేరకు కలెక్టర్ తేజస్సునందులాల్ పవర్ మంగళవారం విచారణ జరిపారు... పూర్తి వివరాలను ఫీల్డ్ లోకి వెళ్లి పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు...ఈ విషయంపై నివేదికను తదుపరి సమర్పించనునట్లుగా ఆర్డిఓ సూర్యనారాయణ తెలిపారు

## పంచాయతీ ఎన్నికల్లో మద్యం-డబ్బు
# కుల రాజకీయాల సంస్కృతి మారాలి

### యువతరం గట్టి డిమాండ్




**ధర్మసాగర్ / డిసెంబర్23 (జర్నలిస్ట్ వార్త):** గ్రామ స్థాయి ప్రజాస్వామ్యానికి పునాది అయిన పంచాయతీ వ్యవస్థ నేడు తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా పంచాయతీ ఎన్నికల సమయంలో మద్యం, డబ్బుతో పాటు కుల రాజకీయాల ప్రభావం అధికంగా పెరుగుతుండటంపై యువతరం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా సాగుతున్న ఈ చెడు సంస్కృతి గ్రామాల అభివృద్ధిని వెనక్కి నెడుతోందని యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల వేళ మద్యం పంపిణీ చేయడం, డబ్బు ప్రలోభాలతో ఓట్లు కొనుగోలు చేయడం మాత్రమే కాకుండా, కులాన్ని ఆధారంగా చేసుకుని ప్రజలను విభజించడం సాధారణంగా మారిందని యువత మండిపడుతోంది. కుల భావజాలాన్ని రెచ్చగొట్టి ఓట్లు దక్కించుకోవాలనే ప్రయత్నాలు గ్రామాల్లో ఐక్యతను దెబ్బతీస్తున్నాయని వారు పేర్కొంటున్నారు. తాత్కాలిక లాభాల కోసం కొంతమంది యువకులు ఈ ప్రలోభాలకు, కుల ప్రేరణలకు లోనవుతుండటంతో గ్రామ భవిష్యత్తే ప్రమాదంలో పడుతోందని హెచ్చరిస్తున్నారు. ఓటు అనే పవిత్రమైన హక్కును మద్యం, నగదు లేదా కుల ప్రాతిపదికన వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి తీరని నష్టం అని యువత స్పష్టం చేస్తోంది. కులం ఆధారంగా ఎన్నికైన నాయకులు గ్రామ సమగ్ర అభివృద్ధి కంటే తమ వర్గ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల పేదల సంక్షేమం, మౌలిక వసతులు, అభివృద్ధి పనులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా యువత ఈ చెడు అలవాట్లకు బానిసైతే వారి వ్యక్తిగత భవిష్యత్తే కాకుండా గ్రామ పాలన కూడా దారి తప్పే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత కొందరు నాయకులు చేసిన ఖర్చులు తిరిగి పొందడంపైనే దృష్టి పెట్టడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి స్థంభించిపోతుందని యువత ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఈ పరిస్థితుల్లో మార్పు అత్యవసరమని నేటి యువతరం గట్టిగా డిమాండ్ చేస్తోంది. కులాన్ని కాదు, వ్యక్తిత్వాన్ని; డబ్బును కాదు, అభివృద్ధిని; మద్యం కాదు, సేవాభావాన్ని ప్రమాణంగా చేసుకుని నాయకులను ఎన్నుకోవాలని యువత పిలుపునిస్తోంది. మద్యం, డబ్బు, కుల రాజకీయాలకు అలవాటు పడిన యువత కూడా ఈ చెడు సంస్కృతిని విడిచిపెట్టి బాధ్యతాయుతంగా ఆలోచించాలని సూచిస్తోంది. గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలవ్వాలంటే స్వచ్ఛమైన, పారదర్శకమైన, కులరహిత ఎన్నికలు తప్పనిసరి అని యువత స్పష్టం చేస్తోంది. ఈ మార్పు ఒక్క యువత వల్ల మాత్రమే సాధ్యం కాదని, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యావంతులు అందరూ కలిసి యువతకు సరైన మార్గదర్శకత్వం ఇవ్వాలని కోరుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో మద్యండబ్బుకుల రాజకీయాల సంస్కృతిని పూర్తిగా నిర్మూలించి, నిజాయితీతో కూడిన, సమాజాన్ని ఏకం చేసే నాయకత్వాన్ని నెలకొల్పినప్పుడే గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తాయని యువతరం విశ్వసిస్తోంది. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ఓటు శక్తితో మార్పు సాధించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఈ సందర్భంగా యువత గుర్తు చేస్తోంది.

# నేడు నింగిలోకి బ్లూబర్డ్ బ్లాక్-2

## శ్రీహరికోటలో బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్ కౌంట్‌డౌన్ ప్రారంభం

అమరావతి,**డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):** కొత్త తరం అమెరికా కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్-6ను మోసుకెళ్లే ఎల్‌వీఎం3-ఎం6 రాకెట్ ప్రయోగానికి 24 గంటల కౌంట్‌డౌన్ మంగళవారం శ్రీహరికోటలో ప్రారంభమైనట్లు ఇస్రో ప్రకటించింది. బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్ కౌంట్ డౌన్ ప్రారంభమైందని, ఉదయం 8.54 గంటలకు రాకెట్ నింగిలోకి ఎగరనున్నట్లు వెల్లడించింది. ఈ ఉపగ్రహం బరువు సుమారు 6,100 కిలోలు ఉంటుంది. స్పేస్‌పోర్ట్‌లోని రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ఎల్‌వీఎం3-ఎం6 వ్యోమనౌకను ప్రయోగించనున్నట్లు ఇస్రో అధికారులు తెలిపారు. అమెరికాకు చెందిన ఏఎస్టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రయోగాన్ని నిర్వహిస్తోంది. శాటిలైట్ ద్వారా నేరుగా మొబైల్ కనెక్టివిటీ కోసం ఉద్దేశించిన ప్రాజెక్టు ఈ బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఉన్నా, ఏ సమయంలోనైనా నేరుగా 4జీ, 5జీ వాయిస్, వీడియో కాల్స్, మెసేజ్‌లు, వీడియో ప్రసారాలు చేసేందుకు వీలుగా ఈ ప్రయోగం చేపట్టారు. వాణిజ్య, ప్రభుత్వ అప్లికేషన్లకు సపోర్ట్ చేసేలా దీనిని రూపొందించారు
.

## మాజీ ప్రధాని పివికి సిఎం రేవంత్ నివాళి



హైదరాబాద్,**డిసెంబర్ 23(జర్నలిస్ట్ వార్త):** భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆర్థిక సంస్కరణల దార్శనికుడు మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు అని సిఎం అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని స్థిరత్వం వైపు నడిపిన అపూర్వ మేధావి, బహుభాషా పండితుడిగా, పరిపాలనలో ఆయన తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. తెలంగాణ బిడ్డగా దేశ ప్రధానిగా ఎదిగి, ప్రపంచ పటంలో భారతదేశానికి గౌరవం పెంచిన మహనీయుడని ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.

# దివ్యాంగులకు ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరం




**హైదరాబాద్ డిసెంబర్23 (జర్నలిస్ట్ వార్త):** దివ్యాంగులు, ప్రమాదాలు లేదా అనారోగ్య కారణాలతో కాళ్లు కోల్పోయిన నిరుపేదల కోసం ఉచితంగా కృత్రిమ కాళ్లు అందించే సేవా కార్యక్రమాన్ని అలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. వరల్డ్ లార్జెస్ట్ లింబ్ ఫిట్టింగ్ సొసైటీ (హైదరాబాద్ బ్రాంచ్) సహకారంతో ఈ ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరాన్ని డిసెంబర్ 27 మరియు 28 తేదీల్లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి ద్వారా అత్యాధునిక సాంకేతికతతో తయారు చేసిన కృత్రిమ కాళ్లను అర్హులైన దివ్యాంగులు, బివ్యాంగ లబ్ధిదారులకు పూర్తిగా ఉచితంగా అమర్చనున్నారు. ఈ కృత్రిమ కాళ్లు నాణ్యమైనవి కావడంతో పాటు, దీర్ఘకాలం ఉపయోగపడే విధంగా రూపొందించబడినవని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగులు మళ్లీ నడిచే సామర్థ్యాన్ని పొందుతూ, స్వావలంబనతో సాధారణ జీవితాన్ని కొనసాగించే అవకాశం కలుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం, పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న దివ్యాంగులు, బివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరం ఎంవి ఆర్, వరంగల్ రోడ్ పరిసర ప్రాంతంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. శిబిరానికి హాజరయ్యే వారు అవసరమైన గుర్తింపు పత్రాలతో ముందుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సేవా కార్యక్రమానికి అలయ్ ఫౌండేషన్ ప్రధాన సహకారం అందిస్తుండగా, వీఏకే ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ డా. మోదలి వెంకటరమణ (వీ.ఐ.నా., గ్రాష్ట్ర.ఐ.) పర్యవేక్షణలో శిబిరం నిర్వహించబడుతుందని నిర్వాహకులు వెల్లడించారు. దివ్యాంగుల జీవితాల్లో ఆశ, ఆత్మవిశ్వాసం నింపడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అధిక సమాచారం కోసం 9490133650, 9885981959, 9949446802, 7095915728నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.